


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | గురువారం 02-03-2023 | సంపుటి : 04 | సంచిక : 164 | పేజీలు : 4 | వెల : రూ 3-00


## టీడీపీ అధికారంలోకి రాగానే ఏటా జాబ్ క్యాలెండర్

పిజి వరకు ఉచిత బస్ పాస్ సౌకర్యం

విద్యా బోధనలో సమూల మార్పులు తీసుకొస్తాం

పాదయాత్రలో యువతతో లోకేశ్ ముఖాముఖి





తిరుపతి,మార్చి1: టీడీపీ అధికారంలోకి రాగానే జనవరి 1, 2025న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని.. అలాగే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు.యువతకు ఉపాధి,ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు. వారికి ప్రాధాన్యతా క్రమంలో ఉద్యోగాలకల్పకు కృషి చేస్తామన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఇర్రంగారిపల్లిలో చంద్రగిరి యువతతో నారా లోకేష్ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇప్పుడు టెన్త్ క్లాస్ వరకు బస్సు పాస్ ఇస్తున్నారు.. తెలుగుదేశం అధికారంలోకి వస్తే పీజీ వరకు ఉచిత బస్సు పాస్ అందజేస్తాం. ఇక వసతి విద్యా దీవెనను రద్దు చేసి నేరుగా కాలేజీలకే ఫీజులు చెల్లిస్తాం. స్టేట్ బోర్డ్ సిలబస్ కేజీ నుంచి పీజీ వరకు పూర్తిగా మార్పు చేసి విద్యా బోధనలో సమూల మార్పులు తీసుకొస్తాం అన్నారు. 31 రోజుల పాదయాత్రలో నాలో చాలా మార్పు వచ్చింది. పాలసీలు నాలుగు గోడల మధ్య తీసుకునేది కాదు. పాలసీల వల్ల ప్రజలకి చెడు జరగకుండా ఉండాలంటే ప్రజల మధ్య తీసుకోవాలన్నారు. కేజీ నుంచి పీజీ వరకు మహిళను గౌరవించడం అనేది విద్యా బోధనలో భాగం కావాలి. అలాగే న్యాయవ్యవస్థలో కూడా సంస్కరణలు రావాలి. న్యాయవ్యవ స్థకి సరైన వసతులు బ్జడెట్ కేటాయి ంపుల్లో పెరిగితే త్వరగా న్యాయం జరుగుతుంది. న్యాయం త్వరగా జరగకూడదు అనే దురాలోచనతోనే జగన్నోకోర్టు కాంప్లెక్స్‌లో నిర్మాణాన్ని ఆపేశారు. జైలు జగన్ పోయి.. బ్రాండ్ బాబు రావాలంటే యువత ఓటు నమోదుపై దృష్టి పెట్టాలని నారా లోకేష్ పిలుపు నిచ్చారు.

## బెంగళూరులో కాకినాడ యువతి దారుణ హత్య..



16సార్లు కత్తితో పొడిచిన ప్రియుడు

యశ్వంతపుర (బెంగళూరు): కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువతి లీలా పవిత్ర (28) దారుణ హత్య కు గురైంది.తనను దూరం పెట్టి వేరే వ్యక్తితో పెళ్లికి సిద్ధమైందన్న కోపంతో ఆమె ప్రియుడు అత్యంత కిరాతంగా ఆమెను పొడిచి చంపేశాడు. బెంగళూరు నగరంలోని జీవనబీమా నగర పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి 7.45 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..లీలా పవిత్ర స్వస్థలం కాకినాడ ఉద్యోగం నిమిత్తం బెంగళూరు వెళ్లి దొమ్లూర్‌లోని ఓ ప్రైవేటు లాబోరేటరీలో పనిచేస్తోంది. అదే లాబోరేటరీలో ఉద్యోగం చేస్తోన్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన దివాకర్ అనే వ్యక్తితో ఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసింది. గత ఐదేళ్లుగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. ఇటీవల వీరి బంధం గురించి లీలా తన ఇంట్లో వాళ్లకు చెప్పగా.. పెళ్లికి వారు అంగీకరించలేదు. దీంతో గత రెండు నెలల నుంచి లీలా.. దివాకర్‌ను దూరం పెడుతూ వస్తోంది. ఇటీవల ఆమెకు మరో వ్యక్తితో వివాహం నిశ్చయమైందని తెలుసుకున్న ప్రియుడు ఆమెపై కోపం పెంచుకున్నాడు.మంగళవారం రాత్రి విధులు ముగించుకుని బయటకు వచ్చిన లీలాపై ఆఫీసు బయటే కత్తితో దాడిచేశాడు. సహోద్యోగులు చూస్తుండగానే పలుమార్లు విచక్షణారహితంగా పొడిచాడు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని దివాకర్‌ను అరెస్టు చేశారు. ఈ ఘటనతో తీవ్రంగా గాయపడిన లీలాను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆమె ఒంటిపై 16 చోట్ల కత్తితో పొడిచిన గాయాలున్నట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బెంగళూరు పోలీసులు వెల్లడించారు.

## ఏపీలో కొత్తగా మరో 6 మండలాలు.. ప్రాథమిక నోటిఫికేషన్ జారీ



అమరావతి: ఏపీలో కొత్తగా మరో 6 మండలాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆరు జిల్లా కేంద్రాలను రెండు మండలాలుగా విడదీస్తూ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది.విజయనగరం, చిత్తూరు, నంద్యాల, అనంతపురం, ఒంగోలును అర్బన్, రూరల్ మండలాలుగా, మచిలీపట్నాన్ని మచిలీపట్నం సౌత్, నార్త్ మండలాలుగా విభజించనున్నట్లు పేర్కొంది. మచిలీపట్నంలోని 1-19, 40 వార్డు, 18 గ్రామాలను మచిలీపట్నం నార్త్‌గా.. మచిలీపట్నం పరిధిలోని 20-39 వార్డులు, మచిలీపట్నం రూరల్ సహా 12 గ్రామాలను మచిలీపట్నం సౌత్ మండలంగా విభజించింది. మండలాల విభజనపై అభ్యంతరాలుంటే తెలపాలని కోరింది. నెలలోగా అభ్యంతరాలను కలెక్టర్‌కు తెలపాలని రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్‌లో పేర్కొంది.

## 175 సీట్లు గెలుస్తామంటున్న జగన్.. ఏ ముఖంతో ప్రజల్లోకి వెళ్తారు?: దేవినేని

మద్దిపాడు: ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మ గేటు మరమ్మతులు చేయడంలో అధికార పార్టీ విఫలమైందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు.బుధవారం మద్దిపాడు మండలం గుండ్లకమ్మ జలాశయాన్ని మాజీ ఎమ్మెల్యే జనార్దన్‌తో కలిసి దేవినేని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జలాశయం గేటు విరిగిపోయి 8నెలలు గడుస్తోందన్నారు. నెల రోజుల్లో మరమ్మతులు చేయిస్తామని ప్రభుత్వం చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎన్నో హామీలు ఇస్తున్నారు గానీ.. రాష్ట్రానికి అప్పులే మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు."పోలవరం నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పి నా.. ఇప్పటికీ ఒక్క పని కూడా ముందుకు సాగడం లేదు. ప్రజా ధనాన్ని సొమ్ము చేసుకుంటూ రాష్ట్రానికి అప్పులు మిగుల్చుతున్నారు. గేట్ల మరమ్మతులు చేయడానికి వచ్చిన గుత్తేదారులకు నిధులు రాకపోవడంతో వదిలేసి పోవడం ప్రత్యక్షంగా చూస్తున్నాం. వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు గెలుస్తామంటున్న ముఖ్యమంత్రి జగన్.. ఏ ముఖం పెట్టుకుని ప్రజల్లోకి వెళ్తారు? ఇప్పటివరకు గుండ్లకమ్మ నుంచి నీరు విడుదల చేయలేదు. ఖరీఫ్‌లో గుండ్లకమ్మ నుంచి రైతులకు నీరందించేందుకు ఎలాంటి మాయమాటలు చెబుతారో వేచి చూడాలి. సీఎం జగన్ చెబుతున్న మాటలు ప్రజలు గమనిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాకు ఓటమి తప్పదు'' అని దేవినేని పేర్కొన్నారు.



## ఒంటరిగా పోటీ చేస్తారా అంటే సమాధానం లేదు

మేం ప్రజలను నమ్ముకుని వెళుతున్నాం

పొత్తుల అవసరం వైసిపికి లేదన్న మంత్రి కాకాణి



అమరావతి,మార్చి1, వచ్చే ఎన్నికల్లో 175 నియోజక వర్గాల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని జగన్ ప్రకటించారని... ఒంటరిగా 175 చోట్ల ఒంటరిగా పోటీ చేసే దమ్ము టీడీపీకి ఉందా అంటూ సవాల్ చేశారని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. జగన్ సవాలుకు సమాధానం చెప్పలేక ఆ పార్టీ నేతలు ముఖాలు చాటేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. సంక్షేమ పథకాల అమలు చేసి ప్రజల్లోకి వెళ్లి మద్దతు ఇమ్మని అడుగుతున్నామన్నారు. యువగళం పాదయాత్రకు జనాదరణ లేదని తెలిపారు. వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ ఆర్థిక సాయంతో పాటు, మాందోస్ తుపాను పంట నష్ట పరిహారం చెల్లించామని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నమ్ముకున్నది ప్రజలను మాత్రమే అని... ఇతర పార్టీలతో పొత్తులు తమకు అవసరం లేదని స్పష్టం చేశారు. ప్యాకేజీలు చెల్లిస్తే కలిసే పార్టీ వైసీపీ కాదన్నారు. ఐదేళ్ల పాటు పాలించిన చంద్రబాబు ను ప్రజలు తిరస్కరించారని, ప్రజల్లో ఆయనకు విశ్వసనీయత లేదన్నారు. కేవలం ఒంటరిగా పోటీ చేసే ధైర్యం ఉందా అని మాత్రమే ప్రశ్నిస్తున్నామని తెలిపారు. పవన్ కళ్యాణ్‌ను, ఆయన పార్టీని అసలు తాము గుర్తించడం లేదు. పవన్ గురించి మాట్లాడితే మాకు అవమానం. పవన్ కళ్యాణ్ స్థాయి తోలుబొమ్మలాటలో జోకర్ మాత్రమే అంటూ వ్యాఖ్యలు చేశారు.కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ అని, రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అని వేర్వేరుగా ఉండవని అన్నారు. కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లతో కలిసే రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని తెలిపారు. 2014కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామని ఎన్నికలకు వెళ్ళారన్నారు. పీఎం కిసాన్‌తో కలిసి రైతు భరోసా ఇస్తామని పదేపదే వైసీపీ ప్రభుత్వం చెబుతోందని అన్నారు. రైతులకు సీజన్‌కు ముందుగానే నీళ్ళు ఇచ్చామన్నారు. సాగునీటి ప్రాజెక్టులు కడితే వ్యయం తప్ప ఏమీ ఉండదని చంద్రబాబు అన్నారని గుర్తుచేశారు. నెల్లూరు లాంటి చోట సంగం బ్యారేజిని తమ ప్రభుత్వం నిర్మించిందని చెప్పారు. టీడీపీ హయాంలో ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి అయ్యిందా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తెనాలికి హెలికాప్టర్‌లో వెళ్ళే అంశాన్ని కూడా ప్రతిపక్షాలు నిర్దేశిస్తాయా అంటూ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశాయి.

## బీజేపీలో చేరిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి

న్యూఢిల్లీ: జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి బీజేపీలో చేరారు. ఎంపీ ధర్మపురి అరవింద్ నేతృత్వంలో కమలం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీనే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీలో చేరిన అనంతరం శ్రావణి మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. ఆ పార్టీలో తనను అణచివేశారని ఆరోపించారు. కన్నీరు పెట్టుకుని బయటకు వచ్చినా బీఆర్ఎస్ అధిష్టానం తనను ఓదార్చలేదన్నారు. ఆత్మాభిమానంతోనే ఆ పార్టీ నుంచి బయటకు వచ్చినట్లు తెలిపారు. జగిత్యాలలో బీజేపీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.: కేసీఆర్ కీలక నిర్ణయం.. బీఆర్ఎస్ యూపీ జనరల్ సెక్రటరీ ఆయనే..



## రోడ్డెక్కనున్న ఒలెక్ట్రా ఈ-టిప్పర్లు..

గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన ఇండియన్ ఏజెన్సీలు

భారతదేశంలో మొట్టమొదటిసారి రోడ్డెక్కుతున్న ఒలెక్ట్రా ఈ-టిప్పర్స్

భారతీయ ఆటోమొబైల్ రెగ్యులేటరీ ఏజెన్సీల నుంచి గ్రీన్ సిగ్నల్

విజయవాడ, మార్చి 1 మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) అనుబంధ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఓజీఎల్) 6లీ4 హెవీ డ్యూటీ ఎలక్ట్రిక్ టిప్పర్లకు హోమోలోగేషన్ సర్టిఫికెట్ను పొందింది. భారతీయ ఆటోమొబైల్ నియంత్రణ సంస్థల నుంచి ఈ సర్టిఫికెట్ పొందినట్లు సంస్థ వెల్లడించింది. కేంద్రీయ మోటారు వాహన నింబంధనలకు అనుగుణంగా.. ఒలెక్ట్రా 6లీ4 హెవీ డ్యూటీ ఎలక్ట్రిక్ టిప్పర్ రోడ్డుపైకి వచ్చేందుకు అవసరమైన అన్నిఅనుమతులు సాధించింది. ఒలెక్ట్రా తయారు చేసిన దేశంలోనే తొలి ఈ-టిప్పర్ మన రహదారులకు అనువైనదో లేదో తెలుసుకునేందుకు పర్వత ప్రాంతాలు, ఎత్తైన ప్రదేశాలు, మైనింగ్, క్వారీతో సహా వివిధ ప్రాంతాలలో పరీక్షలు చేసి సర్టిఫికెట్ను జారీ చేశారు. ఒలెక్ట్రా ఈ-టిప్పర్లు హోమోలోగేషన్ సర్టిఫికెట్ పొందిన సందర్భంగా.. ఆ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కేవీ. ప్రదీప్ మాట్లాడుతూ.. "భారతదేశంలో ఎలక్ట్రిక్ హెవీ వెహికల్ సెగ్మెంట్లో ఒలెక్ట్రా ప్రధాన పాత్ర పోషిస్తోందని, తమ సంస్థలో తయారైన ఈ-టిప్పర్ దేశంలోనే మొట్టమొదటి సర్టిఫైడ్ హెవీ డ్యూటీ ఎలక్ట్రిక్ టిప్పర్గా నిలిచింది." అని చెప్పారు.

## పార్టీ ఆదేశిస్తే విజయవాడ నుంచి పోటీ

వైఎస్‌కు ఆత్మశాంతి లేకుండా చేస్తున్నారు

జగన్ తీరుపై మండిపడ్డ రేణుకాచౌదరి



అమరావతి,మార్చి1 ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డికి ఈ సంతానం మూలంగా సుఖం లేకుండా పోయిందని మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి అన్నారు.. రాజశేఖర్‌రెడ్డికి ఆత్మశాంతి లేకుండా జగన్ ఈ పిచ్చివేషాలు వేస్తున్నారని మండిపడ్డారు. జగన్ అప్పుడు కూడా పిచ్చి వేషాలు వేసే వారని.. అయితే తండ్రిగా రాజశేఖర్ రెడ్డి బయటకు రాకుండా కాపాడినట్లు తెలిపారు. ఇక్కడి ప్రజల పరిస్థితి చూస్తో జాలిపడాలా, కోపం తెచ్చుకోవాలా, ఆక్రోషం తెచ్చుకోవాలో అర్ధం కావడం లేదన్నారు. బంగారం లాంటి రాష్ట్రం పతనం అయిపోతోందని... సుప్రీంకోర్టు తీర్పులను కూడా సీఎం లెక్కచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఎందుకు సీఎంపై సుమోటోగా యాక్షన్ తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నిజానికి నేడు గుడివాడ వెళ్ళాల్సి ఉందని.. అయితే త్వరలో వస్తా ఇది ట్రయిల్ రన్ మాత్రమే అని రేణుక అన్నారు. విజయవాడ పార్లమెంటు నుంచి అయినా అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తానని ప్రకటించారు. నందమూరి తారకరామారావు కూడా రాజశేఖర్ రెడ్డిని గౌరవించేవారని... వారిరువురికి ఒకరిపై ఒకరికి గౌరవం ఉందని తెలిపారు. వారికి ఆత్మశాంతి లేకుండా ఈ పేర్లు ఇప్పుడు జగన్ మార్చారని అన్నారు. నందమూరి తారకరామారావు పేరు ఉంటే పెరుగుతారని... రాజశేఖర రెడ్డి పేరు పెట్టకపోతే ఆయన తరుగుతారు అనుకుంటే పొరపాటే అని చెప్పుకొచ్చారు. ముందు జగన్ నువ్వు ఓ యూనివర్సిటీని తీసుకురా అప్పుడు నీపేరో, తాతపేరో పెట్టుకో అంటూ హితవుపిలికారు.

అమరావతి రైతులను ఎంత అడ్డంపడితే అంతగా వారి ఉద్యమం బలపడుతుందన్నారు. ఈ ఉద్యమం ద్వారా రైతు గౌరవాన్ని పెంచారని.... రైతులకు కులం లేదని అన్నారు. ఏ క్షణం అయినా రాజధాని రైతులు పిలిస్తే తాను వస్తానని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు, హైకోర్టులు చెప్పినా రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదన్నారు. సుప్రీంకోర్టు ముఖ్యమంత్రిపై యాక్షన్ తీసుకోవాలని లేకపోతే ప్రజలే సహాయనిరాకరణ చేస్తారని హెచ్చరించారు.

# సంపాదకీయం

గురువారం 02-03-2023

## రాగింగ్ కు అంతం ఎప్పుడు

ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా ఎక్కడో అక్కడ ఈ ర్యాగింగ్ భూతానికి ఎవరో ఒకరు బలైపోతూనే ఉన్నారు. ఈమధ్యకాలంలో జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే విద్యార్థుల ఆలోచన తీరులో కనిపిస్తున్న క్రూరమైన మనస్థత్వం భవిష్యత్ తరాలు ఎలా ఉండబోతున్నాయోననే భయాన్ని కలిగిస్తున్నాయి. ఇవాల్టికీ కాలేజీలు, యూనివర్సిటీలతో సహా పలు విద్యాసంస్థల్లో విజృంభిస్తున్న భూతం. ఎన్ని చర్యలు చేపట్టినా తెలుగు రాష్ట్రాల్లో ఈ ర్యాగింగ్ సంఘటలు ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. ఒక్క 2015లోనే 90కి పైగా ర్యాగింగ్ ఫిర్యాదులు నమోదవడం గమనించాలి. మొన్నా మధ్య రిషితేశ్వరి ఘటన మరువకముందే మానసిక క్షోభకు గురై, మరో ప్రీతి బలవంతంగా ప్రాణాలను తీసుకుంది.ర్యాగింగ్ భూతానికి బలైన డాక్టర్ ప్రీతి వ్యథ, మంత్రి కేటీఆర్ దృష్టిలో చాలా చిన్న విషయం కావచ్చును, కానీ, ఆ వ్యథ ప్రీతి తల్లి తండ్రుల దృష్టిలో చిన్న సమస్య కాదు. ఆమె చావు. ఆ తల్లితండ్రులను జీవితాంతం వెంటాడుతూనే ఉంటుంది. వేధిస్తూనే ఉంటుంది. ప్రీతి మరణం ఆమె తల్లి తండ్రులు, కుటుంబ సభ్యులనే కాదు,సమాజం మొత్తాన్ని బాధిస్తోంది.మంత్రి కేటీఆర్ దృష్టిలో ప్రీతి మరణాన్ని, ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేస్తున్నాయనే చులకన భావం ఉంటే ఉండవచ్చును, కానీ, సామాన్య ప్రజలు మాత్రం ప్రీతికి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించడంలో ప్రతిపక్షాలు, మీడియా విఫల మయ్యాయనే అంటున్నారు. నిజానికి, కొద్ది మాసాల క్రితం బాసర బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆందోళన సమయంలో విద్యామంత్రి సబితా ఇంద్రా రెడ్డి, విద్యార్థుల డిమాండ్స్ ను సిల్లీ డిమాండ్స్ అని అవమానిస్తే, ఇప్పుడు ప్రీతి మరణాన్ని మంత్రి కేటీఆర్ చిన్న సంఘటనగా పేర్కొని, పేదరికాన్ని, పేదలను మరో మారు అవమానించారు. ప్రీతి అంత్యక్రియలు ముగిశాయి. అయితే ఆమె ఎలా చనిపోయారు? ఆత్మ హత్య చేసుకున్నారా? హత్యకు గురయ్యారా? ఈ విషయంలో ఆమె కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్త పరుస్తున్నారు. ప్రీతి పై విష ప్రయోగం జరిగిందని, ఆమె సోదరి అనుమనిస్తున్నారు. ప్రీతి మృతి విషయంలో ఆమె అక్క అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సర్జరీకి అటెండైన ఆమె అంత సడెన్?గా ఎలా సిక్ అయ్యిందని ప్రశ్నించారు. తనంతట తానే ఎలా ఇంజక్షన్ తీసుకుంటుందని నిలదీశారు. పూర్తి ఆరోగ్యంగా ఉన్న ప్రీతి ఆర్గాన్స్ మూడు, నాలుగు గంటల్లోనే ఎలా పని చేయకుండా పోయాయని అంటున్నారు. డ్యూటీలో చేరిన కొద్ది రోజులకే అంత పవర్ ఫుల్ డ్రగ్ ను ఆమె చేతికి ఎవరిచ్చారన్న అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ప్రీతి అక్క డిమాండ్ చేస్తున్నారు. ఆపరేషన్ తర్వాతనే సీనియర్స్ తో ఆమెకు వాగ్వాదం జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు.ప్రీతి తన సీనియర్స్ తో మాట్లాడిన కాల్ డేటాను బయటపెడితే అసలు నిజాలు బయటికి వస్తాయని ఆమె అంటున్నారు. అలాగే మెడికల్ రిపోర్ట్, అదే విధంగా టాక్సికాలజీ రిపోర్ట్ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ అన్నిటిని మించి పోలీసులు, డాక్టర్లు ఎందుకు మౌనంగా ఉన్నారు, ఎవరిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు అనే అనుమాలు వ్యకమవుతున్నాయి. మరోవంక డాక్టర్ ప్రీతి ఘటనతో మెడికల్ కాలేజీలపై గవర్నర్ తమిళి సై దృష్టి సారించారు. డాక్టర్ ప్రీతి ఆరోగ్యం సరిగా లేదని సమాచారం ఇచ్చిన కాళోజీ హెల్త్ సైన్సెస్ యూనివర్సిటీ వీసీకి గవర్నర్ లేఖ రాశారు. ప్రీతి ఆరోగ్యం పై తప్పుడు సమాచారం ఇచ్చి నిందితుడ్ని కాపాడేందుకు ప్రయత్నించారని యూనివర్సిటీ అధికారులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. మెడికల్ కాలేజీలలో యాంటి రాగింగ్ చర్యలు గట్టిగా తీసుకోవాలని గవర్నర్ తమిళి సై సూచించారు. మహిళా మెడికోలకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇలాంటి సంఘటనలలో ఎలాంటి ఉదాసీనత లేకుండా, తక్షణం స్పందించి కాలేజీలలో బాధ్యులపై కఠిన తీసుకోవాలని సూచించారు. నిజానికి ప్రీతి మరణం విషయంలో ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు మాత్రమే కాదు, మావోయిస్టులు ఇతర సంస్థలు కూడా తప్పు పడుతున్నాయి. ప్రీతి మృతికి కారకులైనవారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జయశంకర్, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి డివిజన్ మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో లేఖ విడుదల చేశారు. ప్రీతిని సీనియర్ సైఫ్ ర్యాగింగ్ చేయడం వల్లే ఆత్మహత్య చేసుకున్నా యాజమాన్యం ఆ విషయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తోందని వెంకట్ ఆరోపించారు. ప్రీతికి న్యాయం చేయాలని విద్యార్థులు ధర్నాలు చేస్తుంటే ఆమె ఆత్మహత్యకు సైఫ్ కారణం కాదని హాస్పిటల్ యాజమాన్యం బుకాయిస్తోందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆస్పత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, ప్రీతి మరణాన్నివిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ఆరోపిస్తున్న మంత్రి కేటీఆర్ ఆమె మరణానికి మతం రంగు పులిమి అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అనుమానాలు కూడా వ్యక్త మవుతున్నాయి. అందుకే ఆయన సైఫ్ అయినా సంజయ్ అయినా ఎవరినీ ఉపేక్షించమని అన్నారని అంటున్నారు. అయితే, సంఘటన జరిగి వరం రోజులు అయినా ఏ ఒక్క ప్రశ్నకు సమాధానం రాని నేపథ్యంలో, ఆమెకు న్యాయం జరగడం అనుమానమే, అంటున్నారు.

## మార్చి 9 నుంచి దశల వారీగా ఆందోళన

విజయవాడ, మార్చి 1,న్యాయమైన డిమాండ్లు, ఆర్థికపరమైన, ఇతర సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు కదం తొక్కేందుకు రెడీ అయ్యారు. ఇప్పటి వరకు ప్రభుత్వంతో సామరస్య పూర్వకంగా చర్చలు జరిపిన ఉద్యోగులు ఇక అమితుమీ తేల్చుకునేందుకు రెడీ అయ్యారు. ఇక తమ నిరసన గళం విప్పాల్సిందేనని డిసైడ్ అయ్యారు. గతంలో సమ్మెకు వెళ్తామని ఉద్యోగ సంఘాలు నోటీసులు ఇచ్చాయి. అయితే సీఎం వైఎస్ జగన్ పలు హామీలు ఇవ్వడంతో అప్పుడు సమ్మెను నిలిపివేశారు. అయితే సీఎం జగన్ ఇచ్చిన హామీలు నేటికి కూడా నెరవేరకపోవడంతో ఇక ఉద్యమ బాట పట్టాల్సిందేనని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఉద్యమ కార్యచరణ ప్రకటించారు. గతంలో మాదిరిగా మంత్రుల ఉప సంఘంతో చాయ్ బిస్కెట్ సమావేశాలు చెల్లవని తేల్చేశారు. ఇక డిమాండ్లు సాధించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఏపీ జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఇప్పటికే తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని పదే పదే హెచ్చరించారు. అయినప్పటికీ తమ డిమాండ్ల సాధన విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదని బొప్పరాజు ఆరోపించారు. ఇందులో భాగంగా ఈనెల 26న రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమ కార్యచరణకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మంగళవారం ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు సీఎస్ జవహర్ రెడ్డితో భేటీ అయ్యారు. యూనియన్ నేతలతో కలిసి ఉద్యమ నోటీసులు ఇచ్చారు. ఉద్యోగుల ఆర్థికపరమైన, ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ ఉద్యమం చేపడుతున్నట్లు నోటీసుల్లో పేర్కొన్నారు.మార్చి 9 నుంచి ఉద్యమ కార్యాచరణ షురూ అవుతుందని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రకటించారు. సీఎస్ జవహర్ రెడ్డితో భేటీ అనంతరం బొప్పరాజు వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులంతా తమ డిమాండ్ల సాధనకు ఆందోళన బాటపట్టాలని పిలుపునిచ్చారు. ముందుగా సెల్ డౌన్, పెన్ డౌన్, భోజన విరామ సమయాలలో నిరసన గళం వినిపించాలని సూచించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కలెక్టరేట్లలో స్పందన దరఖాస్తులు ఇవ్వాలని స్పష్టం చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం స్పందించకపోతే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని బొప్పరాజు వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈసారి చాయ్ బిస్కట్ సమావేశాలతో రాజీపడే ప్రసక్తేలేదని...పోరును ఉధృతం చేస్తామని.. తమ డిమాండ్లు సాధించుకునేందుకు వెనుకాడేది లేదని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రకటించారు.

## అమరావతి భూములపై లోతుగా విచారణ

విజయవాడ, మార్చి 1,అమరావతి రాజధాని భూముల కేసులో మాజీ మంత్రి, టీడీపీ నేత నారాయణకు సీఐడీ మరోసారి నోటీసులు ఇచ్చింది. నారాయణకు 41ఏ సీఆర్పీసీ కింద నోటీసులు జారీచేసింది. మార్చి 6న సీఐడీ ముందు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. నారాయణతో పాటు ఆయన భార్య రమాదేవితో పాటు నారాయణ సంస్థలో ఉద్యోగి ప్రమీల, రామకృష్ణ హౌసింగ్ ఎండీ అంజనీకుమార్, నారాయణ కుమార్తెలు సింధూర, శరణి, అల్లుళ్లు పునీత్, వరుణ్‌కు కూడా సీఐడీ నోటీసులు ఇచ్చింది. మార్చి 7న లేదా 8వ తేదీన విచారణకు రావాలని నారాయణ కుమార్తెలకు నోటీసులు ఇచ్చింది ఏపీ సీఐడీ.రాజధాని భూముల వ్యవహారంలో ఏపీ సీఐడీ హైదరాబాద్ లో సోదాలు నిర్వహిస్తుంది. రాజధాని మాస్టర్ ప్లాన్ అవకతవకల విషయంలో సోదాలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. కూకట్‌పల్లి, గచ్చిబౌలి, కొండాపూర్‌లో ఉన్న నారాయణ కుటుంబ సభ్యుల ఇళ్లలో సీఐడీ సోదాలు చేస్తుంది. ఇప్పటి వరకు మాజీ మంత్రి నారాయణపై ఏపీ సీఐడీ అధికారులు పలు కేసులు పెట్టారు. పదోతరగతి పరీక్షాపత్రం లీకేజీతో పాటు, రాజధాని భూములకు సంబంధించి కేసులు నమోదు చేసింది సీఐడీ.అమరావతి భూముల కేసులో సీఐడి మరోసారి విచారణ వేగవంతం చేసింది. మాజీ మంత్రి నారాయణ కుమార్తె ఇంట్లో సోదాలు చేస్తోంది. హైదరాబాద్‌లోని నివాసం ఉంటున్న ఆమె ఇంట్లో సీఐడీ అధికారులు ఇటీవల తనిఖీలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రకటించడంతో అప్పటి మంత్రిగా ఉన్న నారాయణ అక్రమాలకు పాల్పడ్డారని వైసీపీ ప్రభుత్వం అనుమానిస్తోంది. అందుకే సీఐడీ విచారణ చేస్తోంది. విచారణలో భాగంగా సీఐడీ అధికారులు గతంలోనే నారాయణతోపాటు పలువురు ఇళ్లలో తనిఖీలు చేశారు ఇప్పుడు నారాయణ కుమార్తె ఇంట్లో తనిఖీలు చేశారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, కొండాపూర్, గచ్చిబౌలిలో ఉన్న ఆమె ఇళ్లలో సోదాలు చేస్తున్నారు అధికారులు. అమరావతి భూముల కేసులో కీలక మలుపు తిరిగే ఛాన్స్ ఉన్నట్టు కనిపిస్తోంది. నారాయణ కుమార్తె ఇంట్లో సోదాలు చేసిన సీఐడీ అధికారులు కీలక ఆధారాలు సేకరించినట్టు సమాచారం. నారాయణ, తన కుమార్తెతో మాట్లాడిన ఆడియో క్లిప్ లభించినట్టు తెలుస్తోంది. దీని ఆధారంగా కేసును ముందుకు తీసుకెళ్లాలని సీఐడీ భావిస్తోంది. అమరావతిలో అసైన్డ్ ల్యాండ్స్ అమ్మకాలు , కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయంటూ 2020లో సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో చంద్రబాబు, నారాయణ పేర్లను కూడా చేర్చారు. ఆ కేసుపై తాజాగా గతేడాది ఐదుగుర్ని అరెస్ట్ చేశారు. రాజధాని అసైన్డ్‌భూముల వ్యవహారంలో వైసీపీ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ పోలీసులు చంద్రబాబు, నారాయణలపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టంతోపాటు ఏపీ అసైన్డ్ భూముల చట్టం, ఐపీసీలోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. దర్యాప్తునకు రావాలంటూ నోటీసులు అందజేశారు. దీనిపై కోర్టు స్టే ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలంటే దళితులే ఫిర్యాదు చేయాలి. కానీ థర్డ్ పార్టీ కింద కేసు నమోదు చేశారు. అప్పుడే ఈ అంశంపై దుమారం రేగింది.

## పరిధి దాటారు... సునీల్ పై సీఎస్...

ఒంగోలు, మార్చి 1,నవ్వీన నాపచేనే పండుతుందన్న సామెత ఏపీ సీఐడీ మాజీ చీఫ్ అనీల్ కుమార్ విషయంలో అక్షరాలా జరిగింది. పదవిలో ఉన్నంత కాలం కన్నూమిన్నూ కానకుండా.. ప్రభుత్వ వ్యతిరేకులన్న ముద్ర వేసి ఇష్టారీతిగా కేసులు బనాయించి, వేధించిన ఫలితంగా ఇప్పుడు ఆయనే స్వయంగా చర్యలు ఎదుర్కొనవలసిన పరిస్థితికి వచ్చారు. నిబంధనలను తుంగలోకి తొక్కి ఇష్టారీతిగా వ్యవహరించారన్న ఆరోపణలపై ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ పై చర్యలకు రంగం సిద్ధమైందా? అంటే ఔననే అంటున్నారు పరిశీలకులు. తాజాగా ఆయనపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ డీజీపీక రాజేంద్రనాథ్ రెడ్డిని సీఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. ఏపీ సీఐడీ చీఫ్ హయాంలో రాష్ట్రంలో సామాన్యులపై అక్రమ కేసులు బనాయించి, వారిని కస్టడీలోకి తీసుకుని వేధించడమే కాకుండా.. చిత్రహింసలకు గురి చేశారని ఆరోపిస్తూ హై కోర్టు న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ కేంద్ర హోంశాఖకు చేసిన ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.ఆ ఫిర్యాదపై స్పందించిన కేంద్ర హోం శాఖ ఈ నెల 3న ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డికి లేఖ రాసి తగు చర్యలు తీసుకోవాలసిందిగా ఆదేశించింది. దీంతో ఏపీ సీఎస్ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని నిబంధనల మేరకు ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ పై చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు. కాగా ఏపీ సీఐడీ చీఫ్ గా ఉన్న కాలంలో సునీల్ కుమార్ తీరు అత్యంత వివాదాస్పదంగా ఉన్న సంగతి తెలిసిందే. విపక్ష నేతలపై ఇష్టారీతిగా కేసులు బనాయించి, అరెస్టులతో వేధించి విమర్శలు ఎదుర్కొన్నారు. ఆయన సీఐడీ చీఫ్ గా ఉన్నంత కాలం ఏపీ సీఐడీ అంటే సునీల్ కుమార్ అన్నట్లుగా పరిస్థితి ఉండేది. జగన్ సర్కార్ కొలువుతీరినప్పటి నుంచీ.. ఇటీవల బదలీ అయ్యేంత వరకూ సీఐడీ చీఫ్ గా ఉన్న సునీల్ కుమార్ యాదవ్ తన హయాంలో ఏపీ సీఐడీ ని ప్రభుత్వానికి ఒక ప్రైవేటు సైన్యంలా, విపక్ష నేతలను వేధించడం కోసమే ఈ దర్యాప్తు సంస్థ ఉందా అన్నట్లుగా వ్యవహరించిందన్న ఆరోపణలను ఎదుర్కొంది. రాజకీయ దురుద్దేశంతో కేసులు పెట్టడమే ఏపీ సీఐడి పనిగా పెట్టుకుందని, అందుకోసమే పని చేస్తోందన్న విమర్శలను ఎదుర్కొంది. స్వయంగా సీఐడీ చీఫ్ గా సునీల్ కుమార్ కూడా పలు ఆరోపణలు ఎదుర్కొన్నారు. అయినా కూడా జగన్ సర్కార్ ఆయనకు డీజీగా పదోన్నతి కల్పించింది. అయితే పదోన్నతి ఇచ్చిన నెల వ్యవధిలోనే ఆయనపై బదలీ వేటు వేసింది. డీజీ స్థాయిలో ఉన్న ఆయనకు మరో పోస్టింగ్ కూడా ఇవ్వకుండా

జీఏడీలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణం రాజు అరెస్టు, మ్యాన్ హ్యాండలింగ్, ఐటీడీపీ చీఫ్ చింతకాయల విజయ్ నివాసంపై సీఐడీ పోలీసుల దాడి వంటి ఘటనలన్నీ సునీల్ కుమార్ హయాంలోనే జరిగాయి. జర్నలిస్టు అంకబాబును అర్ధరాత్రి అరెస్టు చేయడం కూడా సీఐడీ చీఫ్ గా సునీల్ కుమార్ ఉన్న సమయంలోనే జరిగింది. ఏపీ సీఐడీ చీఫ్ గా సునీల్ ఉన్న కాలంలో ఆ దర్యాప్తు సంస్థ డీల్ చేసిన కేసులన్నీ వివాదాస్పదంగానే మారాయి. విపక్ష నేతలనే కాదు.. సామాన్యులను సైతం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారన్న నెపంతో వేధించారన్న ఆరోపణలు సైతం సునీల్ కుమార్ పై ఉన్నాయి. అయితే సునీల్ కుమార్ కు ప్రభుత్వం నుంచి పూర్తిగా దన్ను, ప్రోత్సాహం ఉండటంతోనే అలా వ్యవహరించారని పరిశీలకులు సైతం అప్పట్లో విశ్లేషణలు చేశారు. అలాంటి సునీల్ కుమార్ ను ప్రభుత్వం హఠాత్తుగా సీఐడీ చీఫ్ గా తప్పించడం.. ఆ తరువాత ఆయన లాంగ్ లీవ్ లో వెళ్లడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ప్రకాశం జిల్లాలోని ఒక రెస్టారెంట్, విశాఖ జిల్లాలో ఓ 50 ఎకరాల భూమి విషయంలో సునీల్ కుమార్ తన పరిధి దాటి వ్యవహరించడంతోనే ప్రభుత్వం ఆయనను పక్కన పెట్టేసిందన్న ప్రచారం అప్పట్లో విస్తృతంగా జరిగింది. అది ఎంత వరకూ నిజమన్నది పక్కన పెడితే.. ప్రభుత్వం ఆయనపై వేటు వేయడం వెనుక ఏదో పెద్ద కారణమే ఉందని మాత్రం అందరూ అప్పట్లో భావించారు. మొత్తం మీద ప్రభుత్వానికి సానుకూలంగా.. పరిధి దాటి మరీ వ్యవహరించిన సునీల్ కుమార్ పై ఇప్పుడు అదే ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి ఉపక్రమించడం మాత్రం సంచలనంగా మారింది.

## తిరుమలలో ఫేషియల్ రికగ్నైజేషన్

తిరుమల, మార్చి 1,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో భక్తులకి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తోన్న తిరుమల తిరుపతి దేవస్థానం. మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమలకు వచ్చే భక్తులకు గదుల కేటాయింపు.. కాషన్ డిపాజిట్ తిరిగి చెల్లించే కౌంటర్ల ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ అమలు చేయనుంది. బుధవారం నుంచే ఈ విధానాన్ని ట్రైల్ ఫేజ్ లో ప్రారంభించింది.తిరుమల శ్రీవారి సర్వదర్శనం, లడ్డూప్రసాదం, గదుల కేటాయింపు, రీఫండ్ చెల్లింపు అంశాల్లో మరింత పారదర్శకత పెంచేందుకు వీలుగా బుధవారం నుంచి తిరుమలలో ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని టీటీడీ ప్రయోగాత్మకంగా అమలు చేయనుంది.తిరుమలలో ఉన్న గదుల కేటాయింపు కౌంటర్లు, కాషన్ డిపాజిట్ తిరిగి చెల్లించే కౌంటర్ల వద్ద ఈ పరిజ్ఞానం ప్రయోగాత్మకంగా ప్రారంభిస్తారు. రెండవ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి టోకెన్లు లేకుండా సర్వదర్శనానికి వెళ్ళే భక్తులకు కూడా ఈ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి లడ్డూలు జారీ చేస్తారు.తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల తలనీలాలు తీసే క్షురకులు.... ఇన్ఫెక్షన్లు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తిరుపతికి చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కృష్ణప్రశాంతి సూచించారు. తిరుమల ఆస్థాన మండపంలో కళ్యాణకట్ట క్షురకులకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణప్రశాంతి మాట్లాడుతూ క్షురకులు భక్తులకు చాలా దగ్గరగా ఉండి సేవలందిస్తారని... కావున మాస్కులు ధరించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రధానంగా ఊపిరితిత్తులు, వెంట్రుకలు, ముక్కు ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉందన్నారు. వీటిని నివారించేందుకు లోషన్ తో ఎప్పటికప్పుడు చేతులను శుభ్రం చేసుకోవాలని, చేతులకు తడి లేకుండా చూసుకోవాలని సూచించారు.ఎక్కువసేపు కూర్చొని పని చేయాల్సి రావడం వల్ల మోకాలి నొప్పి, నడుము నొప్పి రాకుండా గంటకోసారి ఐదు నిమిషాలు లేచి నడవాలని డాక్టర్ ప్రశాంతి సూచించారు. విధులు ముగిసిన తర్వాత ప్రతి ఒక్కరూ మెడ, భుజాలకు సంబంధించిన వ్యాయామం చేయాలని చెప్పారు. అనంతరం పలువురు క్షురకులు అడిగిన అనారోగ్య సమస్యలకు పరిష్కారాలను తెలియజేశారు.

## వృద్ధాప్య ఫించన్లలలో మార్పులు

విజయవాడ, మార్చి 1, ఏపీలో వృద్ధాప్య పింఛన్ల పంపిణీలో కీలక నిర్ణయం తీసుకుంది. వృద్ధులకు వేలిముద్రలు పడకపోవడంతో పింఛన్ పంపిణీలో సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు వేలిముద్రల సమస్య ఉన్న వృద్ధులకు ఆధార్ అనుసంధానంతో లబ్ధిదారుని ఫేస్ ను యాప్‌లో సరిపోల్చుకొని పెన్షన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం వాలంటీర్లను ఆదేశించింది. మార్చి 1 నుంచి ఈ విధానం అమలుచేయాలని నిర్ణయించింది. అలాగే వేలిముద్రల విధానంతో ఇతర పద్ధతులు కొనసాగుతాయని ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది జనవరి 1 నుంచి వృద్ధాప్య పింఛన్ పెంచింది ప్రభుత్వం. సామాజిక పెన్షన్లు 2750కి పెంచి జనవరి ఒకటో తేదీ నుంచే పంపిణీ చేస్తుంది. రూ.250 పెంచి రూ. 2,750కి పెన్షన్ అందిస్తున్నారు. రాష్ట్రంలో 64.74 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. దీంతో పెన్షన్లకు నెలకు అందిస్తున్న మొత్తం రూ.1786 కోట్లకు చేరింది. ఆ తర్వాత 2024 జనవరికి రూ.3000 పింఛన్ అందిస్తామని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. దీంతో ఎన్నికల హామీ పూర్తి చేసినట్లు అవుతుందంటున్నారు. పింఛన్ల కోసం రూ.130.44 కోట్లు నెలకు అదనపు వ్యయం వెచ్చిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.ఏపీలో వరుసగా నాలుగో ఏడాది వైఎస్ఆర్ రైతు భరోసా నిధులను సీఎం జగన్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి విడుదల చేశారు. ఈ ఏడాది మూడో విడతగా 51.12 లక్షల మందికి రూ.1,090.76 కోట్ల నిధులను విడుదల చేశారు. మంగళవారం (ఫిబ్రవరి 28) తెనాలి మార్కెట్ యార్డులో జరిగిన కార్యక్రమంలో సీఎం జగన్ మాట్లాడారు. వరుసగా నాలుగో ఏడాదిలో కూడా ఇప్పటికే రెండు విడతల్లో రూ.11,500 సాయం అందించారు. మూడో విడతగా ఒక్కొక్కరికి మరో రూ.2 వేల చొప్పున 51.12 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.1,090.76 కోట్లు వేశారు.

## అమల్లోకి డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రామ్

గుంటూరు, మార్చి 1,పీజీ వైద్య విద్యార్థులందరూ డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రాం కింద గ్రామీణ ఆసుపత్రుల్లో తప్పనిసరిగా మూడు నెలలపాటు పనిచేసే విధానం బుధవారం నుంచి అమల్లోకి వచ్చింది. జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లోని విద్యార్థులకు దీన్ని అమలుచేసేందుకు తగిన చర్యలు తీసుకున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని వెల్లడించారు. మంగళగిరిలోని వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో ఫిబ్రవరి 28న ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రుల వారీగా మ్యాపింగ్ చేసిన జాబితాను వైద్య కళాశాలలకు పంపామన్నారు. ఈ జాబితాలో ఉన్న పీజీ విద్యార్థులు తప్పనిసరిగా ఆసుపత్రుల్లో బ్యాచ్‌ల వారీగా పనిచేస్తారని తెలిపారు. ప్రతి బ్యాచ్‌లో 250 మంది విద్యార్థులు ఉంటారన్నారు. తెలంగాణలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ జరగకుండా యాంటీ ర్యాగింగ్ కమిటీలు చర్యలు తీసుకోవాలన్నారు. కొంతమంది ప్రొఫెసర్లు సొంత క్లినిక్స్ పెట్టుకుని పీజీ విద్యార్థులపై పనిభారం మోపుతున్నారన్న సమాచారం ఉందని, ఇలాంటివి జరగకుండా చూడాలని కోరారు. చదువుల ఒత్తిడి లేకుండా కళాశాలల్లో అవసరమైన వాతావరణాన్ని సృష్టించాలని, విద్యార్థుల నుంచి ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేకంగా పెట్టెలు ఏర్పాటుచేయాలన్నారు. కళాశాలల్లోని ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలన్నారు. ప్రతి విద్యార్థిని దిశ యాప్ ఉపయోగించేలా అవగాహన కల్పించాలన్నారు. సీనియర్, జూనియర్ వైద్య విద్యార్థులకు వేర్వేరుగా భోజన సమయాలు ఉండాలని సూచించారు. నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్‌ఎంసీ) మార్గదర్శకాలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిప్రకారం పీజీ వైద్య విద్యార్థులకు మార్చి 1 నుంచి 'డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రామ్' అమలుచేస్తున్నారు. ప్రైవేట్, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ వైద్య విద్యను అభ్యసించే వారు కోర్సు ముగిసేలోగా మూడు నెలలపాటు జిల్లా ఆసుపత్రుల పరిధిలో పనిచేయడాన్ని ఎన్‌ఎంసీ తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే. గతేడాది నుంచే ఈ విధానాన్ని అమలుచేసేందుకు ప్రయత్నించగా కొవిడ్ కారణంగా సాధ్యపడలేదు. ఈ మినహాయింపును ఎన్‌ఎంసీ తొలగించడంతో ఈ ఏడాది నుంచి అమలుచేసేందుకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలోని 30 ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో కలిపి సుమారు రెండువేల మంది ప్రతి ఏటా పీజీలో ప్రవేశాలు పొందుతున్నారు.విద్యార్థుల సౌకర్యార్థం ప్రథమ, మూడో సంవత్సరం చదివే సమయంలో కాకుండా రెండో సంవత్సరం విద్యార్థులకు మాత్రమే ఈ డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రామ్‌ను అమలుచేస్తామని డీఎంఈ డాక్టర్ వినోద్‌కుమార్ వెల్లడించారు.

## ఇక 2 రోజులు విశాఖలోనే...

విశాఖపట్టణం, మార్చి 1, ఏపీ రాజధాని విషయంలో సీఎం జగన్ వెనక్కి తగ్గేదేలే అంటున్నారు. మూడు రాజధానుల అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నప్పటికీ ఢిల్లీ వేదికగా సీఎం జగన్ విశాఖ రాజధాని అని.. త్వరలోనే తాను కూడా షిఫ్ట్ అవుతానని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒకవైపు అమరావతి ఉద్యమం జరుగుతున్నప్పటికీ రాజకీయ పక్షాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ బీజేపీ సైతం మోకాలడ్డుతున్నా నిర్ణయం తీసేసుకున్నా వెనక్కి తగ్గను అన్నట్లు సీఎం జగన్ వ్యవహరిస్తున్నారు. వీలైనంత త్వరలో విశాఖకు షిఫ్ట్ అవ్వాలని నిర్ణయించుకున్నారు. మార్చి రెండో వారం లేదా ఏప్రిల్ మొదటి వారానికల్లా విశాఖకు తరలిపోవాలని సీఎం జగన్ ముహూర్తం ఫిక్స్ చేసుకున్ననట్లు తెలుస్తోంది.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విశాఖ నుంచి పరిపాలన కొనసాగించడానికి అన్ని ఏర్పాట్లను అధికార యంత్రాంగం చేస్తోంది. కొన్ని రోజులుగా జగన్ నివాసానికి సంబంధించి విశాఖలో అధికార యంత్రాంగం జల్లెడ పట్టింది. అయినప్పటికీ ఎక్కడా నివాసానికి ఇల్లు దొరకలేదు. దీంతో ప్రస్తుతానికి తాత్కాలికంగా పోర్ట్ గెస్ట్‌హౌస్ నుంచే సీఎం జగన్ పరిపాలన చేసేలా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సీఎం నివాసానికి సంబంధించి రిషికొండలో ఇప్పటికే నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అది పూర్తయ్యేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉందని తెలియడంతో ప్రస్తుతానికి పోర్ట్ గెస్ట్‌హౌస్ నుంచే పాలన చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.రిషికొండలో ఇంటి నిర్మాణం పూర్తి అయితే అక్కడ నుంచే ఇక పాలన పూర్తి స్థాయిలో అందించాలని సీఎం జగన్ భావించారు. అయితే అందుకు పరిస్థితులు అనుకూలించడం లేదు. ఇంటి నిర్మాణానికి మరింత సమయం పట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పోర్ట్ గెస్ట్ హౌస్‌లో ఉంటూ పాలన చేపట్టాలని సీఎం జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వారంలో రెండు రోజులు మాత్రమే అక్కడ నుంచి పరిపాలన కొనసాగించాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం. షిఫ్ట్ అయిన తర్వాత ప్రతి సోమ, మంగళవారం విశాఖలోనే సీఎం జగన్ అందుబాటులో ఉంటారని తెలుస్తోంది.ప్రతీ బుధవారం పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ఎంపిక చేసిన ప్రాంతంలో సీఎం జగన్ పర్యటించనున్నారు. బుధవారం రాత్రి పల్లె నిద్రలో భాగంగా ఆయా ప్రాంతాల్లో సీఎం జగన్ బస చేయనున్నారు. అనంతరం గురువారం ఉదయం విశాఖకు వెళ్లి అక్కడ నుంచి రాత్రికి అమరావతి చేరుకుంటారని తెలుస్తోంది.

# ఈసీ రాడార్ లో వైసీపీ...

తిరుపతి, మార్చి 1,రాజకీయ పార్టీలకు ప్రత్యేక విధి, విధానాలు ఉంటాయి. ఇవి ఒక్కో పార్టీకి ఒక్కో విధంగా ఉంటాయి. దానినే పార్టీ రాజ్యాంగం అంటారు. జాతీయ, ప్రాంతీయ అనే తేడా లేకుండా ప్రతి పొలిటికల్ పార్టీ.. ఎన్నికల సంఘానికి తమ రాజ్యాంగాన్ని అందించాల్సి ఉంటుంది. అందులోని నియమావళి.. ప్రజా ప్రాతినిధ్య చట్టానికి లోబడి ఉంటేనే.. ఎన్నికల సంఘం పార్టీలకి గుర్తింపు ఇస్తుంది. అనుమతి పొందిన తర్వాత పార్టీ రాజ్యాంగంలో ఏమైనా మార్పులు, చేర్పులు చేస్తే... వాటిని ఈసీకి తప్పక తెలపాల్సి ఉంటుంది. ఆ మార్పులు కూడా నియమాలు, నిబంధనలకు లోబడి ఉంటేనే ఎన్నికల సంఘం ఆమోదించి... రికార్డుల్లో ఎక్కిస్తుంది. తద్వారా భవిష్యత్తులో పార్టీలో ఏమైనా అంతర్గత సమస్యలు ఉత్పన్నమైన సమయంలో... సమర్పించిన రాజ్యాంగం ఆధారంగా ఈసీ నిర్ణయం తీసుకుంటుంది. అందుకే.. రాజ్యాంగం విషయంలో పార్టీలు చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుందని నిపుణులు సూచిస్తుంటారు. మధ్యలో చేసిన మార్పులు.. ఈసీ వద్ద అప్డేట్ చేయకపోతే.. మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తుంటారుమహారాష్ట్రలో అధికార శివసేన పార్టీ పేరు, గుర్తు విషయంలో.. ఉద్ధవ్ థాక్రే వర్గానికి, సీఎం ఏక్ నాథ్ షిండే వర్గానికి మధ్య విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ వివాదం కేంద్ర ఎన్నికల సంఘానికి చేరింది. ఫిర్యాదులపై పరిశీలన జరిపిన ఈసీ... శివసేన పేరు, పార్టీ ఎన్నికల గుర్తు "విల్లు - బాణం" .. మహారాష్ట్ర సీఎం ఏక్ నాథ్ షిండే వర్గానికే చెందుతాయని తేల్చి చెప్పింది. ఈ సందర్భంగా.. ఈసీ కీలక అంశాలు ప్రస్తావించింది. పార్టీ పేరు, గుర్తు తమదేనని చెప్పుకోవడానికి థాక్రే వర్గం 2018 నాటి పార్టీ రాజ్యాంగం ఆధారపడుతోందని... కానీ, ఆ రాజ్యాంగ సవరణ గురించి ఎన్నికల సంఘానికి తెలియజేయలేదని పేర్కొంది. 2018లో చేసిన సవరణ తమ వద్ద రికార్డు కాలేదని తెలిపింది. పైగా.. అధ్యక్షుడిగా ఎన్నుకోవడానికి ఎలక్టోరల్ కాలేజ్ ని అధ్యక్షుడే నామినేట్ చేసేలా పార్టీ రాజ్యాంగంలో మార్పులు చేశారని.. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ప్రకటించింది. షిండే వర్గానికి అనుకూలంగా ఈసీ నిర్ణయం వెలువడేందుకు పలు అంశాలు కారణమైనా.. అందులో పార్టీ రాజ్యాంగం అంశం కూడా ముఖ్యమైనది కావడం గమనార్హం.ఇక.. కేంద్రం ఎన్నికల సంఘం తాజాగా ఆంధ్రప్రదేశ్ లోని అధికార వైఎస్సార్సీపీపై దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. గతేడాది జూలైలో పార్టీ ప్లీనరీ సమావేశాలు నిర్వహించిన వైఎస్సార్సీపీ... వైఎస్ జగన్ని జీవితకాల అధ్యక్షుడిగా ప్రకటించింది. అధ్యక్ష నియామకంలో మార్పులతో పాటుగా పార్టీ రాజ్యాంగం సవరణల ప్రతిపాదనలకు కూడా ప్లీనరీ ఆమోదం తెలియజేసింది. పార్టీ రాజ్యాంగంలోని ఆర్టికల్ -1 ప్రకారం... యువజన, శ్రామిక, రైతు కాంగ్రెస్ పార్టీని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీగా లేదా వైఎస్సార్సీపీగా మారుస్తూ తీర్మానం చేశారు. ఇందుకు సంబంధించి మీడియాలో వచ్చిన వార్తలపై స్పందించిన ఈసీ... రాజకీయ పార్టీకి శాశ్వత అధ్యక్షుడి నియామకం అప్రజాస్వామికమని తేల్చి చెప్పింది. ఈ నిర్ణయం చెల్లదని స్పష్టం చేసిన ఎన్నికల సంఘం.. ఏ పార్టీలో కూడా శాశ్వత అధ్యక్షులు ఉండరంది. పార్టీలో శాశ్వత అధ్యక్షుడు లేదా శాశ్వత పదవులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అభిప్రాయపడింది. అలాంటి ఎన్నిక నియమ నిబంధనలను ఉల్లంఘించినట్లేనని తెలిపింది. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీకైనా ఎన్నికలు జరగాలని సూచించింది. రాజకీయ పార్టీలు చేసే అప్రజాస్వామిక సవరణలను గుర్తించేది లేదంది. ఈ మేరకు... వివరణ ఇవ్వాలని వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శికి నోటీసులు పంపింది. ఈసీ నోటీసులతో వైఎస్సార్సీపీ శాశ్వత అధ్యక్షుడి విషయంలో యూటర్న్ తీసుకుంది. ఈ మేరకు నోటీసులకి సమాధానం ఇచ్చిన ఏపీ అధికార పార్టీ.... తమ పార్టీలో శాశ్వత అధ్యక్షుడి ఎన్నిక జరగలేదని వివరణ ఇచ్చింది. జగన్ ను కేవలం 5 ఏళ్ల కాలానికి అధ్యక్షుడిగా ఎన్నుకున్నామని.. ఆ తర్వాత మళ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అప్పట్లో ప్రకటించారు. జగన్ ను పార్టీకి శాశ్వత అధ్యక్షుడిగా చేయాలన్నది కేవలం నాయకుల అభిలాష మాత్రమే అని... అయితే ఈ ప్రతిపాదనను సీఎం జగన్ ఆదిలోనే తిరస్కరించారని చెప్పారు. మరింత వివరణాత్మకంగా తెలిపేందుకు అంతర్గత కమిటీ వేసి నివేదికను ఈసీకి అందిస్తామని తెలిపారు. అయితే... వైఎస్సార్సీపీ తమ పార్టీ రాజ్యాంగంలో చేసిన సవరణలు ఇప్పటి వరకు ఈసీ రికార్డుల్లోకి ఎక్కలేదని తెలుస్తోంది. ఈ క్రమంలోనే... ఇటీవల మహారాష్ట్రలో శివసేన పార్టీ విషయంలో వివాదానికి తెరదించిన కేంద్ర ఎన్నికల సంఘం.. మిగతా పార్టీల రాజ్యాంగంపై దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. పార్టీల నియమావళి, రాజ్యాంగంలో సవరణలకు సంబంధించి అందిన ప్రతిపాదనలను పరిశీలిస్తున్నట్లుగా సమాచారం. వైఎస్సార్సీపీ పేరు మార్పు.. అధ్యక్షుడి ఎన్నికకి సంబంధించిన సవరణలను ఎన్నికల సంఘం అధికారులు క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నారట. సవరణలు ప్రజా ప్రాతినిధ్య చట్టానికి అనుగుణంగా లేకపోతే.. వైఎస్సార్సీపీపై చర్యలు తప్పవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో.. పార్టీ పేరు మార్పు సహా పలు కీలక సవరణలపై పరిశీలన అనంతరం.. కేంద్ర ఎన్నికల సంఘం ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తిగా మారింది.

# కొండలను కాపాడండి


## అన్యక్రాంతమవుతున్న కొండ స్థలాన్ని పరిశీలించిన సిపిఐ బృందం

బద్వేలు బద్వేల్ పట్టణంలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతం అవుతున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు ఈ అలుసుగా తీసుకున్న భూ బకాసురులు పట్టణంలోని చెన్నంపల్లి గ్రామ పొలంలో సర్వే నెంబర్ 15 80 సాయిబాబా గుడి ప్రక్కన ఉన్న కొండ పైన కబ్జాదారుల కన్ను పడడంతో పట్టపగలే జెసిబి హిటాచీలు పెట్టి మట్టి రాళ్లు తీస్తూ చదును చేసుకొని ఆ స్థలం నందు రూములు నిర్మించుకుంటే ఆ రూములకు డోర్ నెంబర్లు ఇచ్చిన ఘనత మున్సిపాలిటీ అధికారుల ది ఇటీవల కాలంలో లక్షలాది రూపాయలు విలువైన ఎన్జీవో స్థలాల పైన కొంతమంది పెద్దలు గద్దలు గవాలి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అటు రెవెన్యూ మున్సిపాలిటీ అధికారులు చోద్యం చూస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్ విమర్శించారు మంగళవారం సిపిఐ బద్వేలు పట్టణ అశ్రీ ఆధ్వర్యంలో అక్రమంగా చదును చేస్తున్న స్థలాన్ని పరిశీలించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఇటీవల కాలంలో ప్రభుత్వ స్థలాలు అధికార పార్టీ ఆర్థిక బలం అండదండలో ఉన్న వారు ఇదేచ్ఛగా నిర్మాణాలను చేపడుతున్న రెవిన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ పత్రికా ప్రకటన మాత్రమే ఇస్తున్నారని ఏ ఒక్కచోట హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయలేదని దీనిని అలుసుగా తీసుకున్న భూ బకాసురులు కొండలు, గుట్టలు సైతం వదలకుండా దర్జాగా కబ్జా చేస్తున్నారని ప్రభుత్వ స్థలాలను కాపాడలేని అధికారులు ఉన్నా లేనట్టు అని వారు పేర్కొన్నారు అక్కడ పనిచేస్తున్న జెసిబి, హిటాచిలను వారు అడ్డుకొని పంపించి వేశారు బద్వేల్ రెవిన్యూ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ భూ బకాసురులకు వంతపడటం మాని అన్యక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కొండలను గుట్టలను కాపాడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, పట్టణ కార్యదర్శిబాలు,జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, పట్టణ సహాయ కార్యదర్శి జి ఎల్ నరసింహ, ఏరియాకార్యవర్గ సభ్యులు పివి రమణ, పెంచలయ్య, బాబు, నాయకులు నాగ సుబ్బయ్య, మేరుగ చెన్నయ్య, కాకి మల్ల సుబ్బారాయుడు, సుబ్బారెడ్డి సుబ్బరాయుడు, చెన్నయ్య, జాన్, యేసయ్య తదితరులు పాల్గొన్నారు

# శాశ్వత లోక్ అదాలత్ చైర్ పర్సన్ గా మేరీ గ్రేస్ కుమారి

ఏలూరు పశ్చిమగోదావరి జిల్లా శాశ్వత లోక్ అదాలత్ చైర్ పర్సన్ గా బుధవారం మేరీ గ్రేస్ కుమారి బాధ్యతలు చేపట్టారు. ఆమెకు న్యాయవాదులు గుంటూరు బాబు గణేష్, గుంటూరు చంద్రమౌళి లు శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో ఫోక్సో కోర్టు న్యాయమూర్తిగా విశేష సేవలు అందించి, పదవి విరమణ చేసిన మేరీ గ్రేస్ కుమారి ని తిరిగి శాశ్వత లోక్ అదాలత్ చైర్ పర్సన్ గా నియమించడం పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఆమె ఆధ్వర్యంలో శాశ్వత లోక్ అదాలత్ పశ్చిమగోదావరి జిల్లాలో చక్కటి సేవలు అందజేస్తుందని న్యాయవాదులు గుంటూరు బాబు గణేష్, గుంటూరు చంద్రమౌళి తెలియజేశారు. లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ చీఫ్ మునీశ్వరరావు, డిప్యూటీ చీఫ్ కౌన్సిల్ రామ్మోహన్ రావు, అసిస్టెంట్ కౌన్సిల్ టి మధు లు పాల్గొన్నారు

# ప్రజాభిమానాన్ని చూరగోన్న మహానేత స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు



## -నేడు ఆయన జయంతి

ప్రజాభిమానాన్ని చూరగోన్న మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు. ఈయన మార్చి 2, 1935న అప్పటి కరీంనగర్ జిల్లా ధన్వాడ గ్రామంలో (ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా) జన్మించారు. న్యాయవిద్య అభ్యసించిన శ్రీపాదరావు ప్రారంభంలో పంచాయతి కార్యాలయంలో క్రిందిస్థాయి ఉద్యోగిగా జీవనం ఆరంభించి, రాజకీయాలలో ప్రవేశించి సర్పంచిగా, సమితి అధ్యక్షుడిగా, భూ తనఖా బ్యాంకు చైర్మెన్గా, మూడుసార్లు మంథని శాసనసభ్యుడిగా, శాసనసభ స్పీకరుగా అంచెలంచెలుగా ఎదిగారు. 1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందినా మౌళి పటేల్ రాధాకిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించాడు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన అయన ప్రాధమికవిద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తిచేశాడు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్ లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉ ద్యోగం కొన్ని రోజులు చేశారు. ఆ తరువాత నాగపూర్ లో న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్. ఎల్. బి. పూర్తి చేసి ప్రాక్టీసు పెట్టారు. తండ్రి మరణాంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నాడు. కొన్ని రోజుల తరువాత స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చేయాలని ప్రజలు ఒత్తిడిచేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రాజకీయాల్లోకి అడుగిడాలని స్నేహితులు, హితులు ప్రోత్సాహించారు. ఆ దిశగా అడుగులు వేస్తూ పోటీ చేసి మొదటిసారి సర్పంచ్ గా ఎన్నుకోబడ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎం బి చైర్మన్ పదవికి మంథని నుండి గెలిచాడు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎల్ ఎం బి బ్యాంకు ఛైర్మన్ ఎన్నిక ఎంతో సహకరించింది. దీంతో పూర్తిగా నియోజకవర్గానికే ఆయన సుపరిచితమైనాడు. పదవివస్తే ముఖంచాటు చేసుకునే నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకునిగా ఎదిగాడు. 1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మెల్యెగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాదించగలుగుతాడా అనే అంశం పై స్వపార్టీ, విపక్షాలలో చర్చ జరిగింది. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసనసభ నియోజకవర్గం నుండి పోటిగా విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి దిగారు. వీరిద్దరి మధ్య గట్టి పోటి నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగాఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవి నదిప్టించారు. ఆ పదివికి వన్నె తెచ్చారని ఎంతోమంది ప్రముఖులు, రాజకీయా విశ్లేసకులతో ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివ్రుదిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. 1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యేక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్రఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలయ్యాడు. అయిన ఓటమి పాలయిన ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చాడు. పాలకపక్షం, ప్రాతినిధ్యం వహిస్తున్న అప్పటి శాసన సభ్యులు రామ్ రెడ్డి పై కనీసం పల్లెత్తు మాట, విమర్శ కూడా చేయకుండా హుందాగా వ్యవహరించి, తన ప్రజాభిమాన్ని మరింత చూరగొన్నారు.ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే పరిస్థితుల్లోనే ఆయనను మృత్యువు నక్సల్స్ రూపంలో కబళించింది. 1999 ఏప్రిల్ 13 న మహాదేవపూర్ మండలం అన్నారంకు తన అనుచర వర్గంతో వెళ్లివస్తున్న క్రమంలో మార్గ మధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలి తీసుకెళ్ళి కరుకు తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారు. ఈ సంఘటన రాష్టాన్ని కుదిపివేసింది. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకుణ్ణి నిష్కారణంగా హతమార్చిన నక్సల్స్ పై విమర్శలు గుప్పు మన్నాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పట్టినట్లు చెప్పుకొనే నక్సల్స్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం ప్రతి ఒక్కరు ప్రత్యేక్షంగా విమర్శించారు. అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సైతం హుటాహుటిన మర్తురీలో ఉన్న మృత దేహాన్ని చూసేందుకు తరళివచ్చారు. నక్సల్స్ కు వెతిరేఖంగా నినాదాలు చేస్తూ, కన్నీటి పర్యంతమై అయన అంత్య క్రియల్లో పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో వివాహిత మృతి

మదనపల్లె మదనపల్లె పట్టణంలోని ఎన్వీఆర్ లేవౌట్ నందు ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులు ఆమె గృహం వద్ద ఆందోళన చేపట్టారు. బంధువుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్వీఆర్ లేవౌట్ నందు భార్యాభర్తలు ఛాయ, నాగేంద్ర కాపురం ఉంటున్నారు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. ఛాయ పట్టణంలోని ఓ ప్రయివేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తోంది. భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ఆమె ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని భర్త ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించారు. మృతురాలి కుటుంబ సభ్యులు భర్తే ఆమెను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. మదనపల్లె రూరల్ ఎస్ఐ చంద్రశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# జర్నలిస్టుల పై కేసులు ఎత్తివేయాలి

విజయవాడ తమవృత్తి ధర్మంలోభాగంగా సమాచారాన్ని సేకరించిన జర్నలిస్టుల మీద ఎస్సీ,ఎస్టీ కేసులు పెట్టడం అన్యాయమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి విమర్శించారు. కదిరిలో జర్నలిస్టులపై ఎస్సీ, ఎస్టీ కేసులు మోపటాన్ని ఏపీ బీజేపీ ఖండిస్తుంది. జర్నలిస్టులపై అక్రమంగా పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని ఏపీ డీజీపీని డిమాండ్ చేస్తున్నామని అయన అన్నారు.

# పిచ్చికుక్క స్వైర విహారం

రాయవరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరం మండలం కూర్మాపురం గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. పిచ్చికుక్క దాడిలో ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు భయాందోళనలోవున్నారు. వెంటనే కుక్కలను పట్టించి పిల్లలను పెద్దలను కుక్కలు దాడి నుండి కాపాడుమని కోరుకుతున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది,సంబంధిత మండల అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# టీడీపీ, వైకాపా రెండు కుటుంబ పార్టీలే

గూడూరు మూడు లక్షల కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని అవినీతి లేని పాలన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్నారని ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా ప్రధానమంత్రి చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోమ వీర్రాజు వెల్లడించారు గూడూరు పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో జరిగిన కార్యకర్తలు విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు గూడూరు పట్టణంలో నిర్వహించిన నియోజకవర్గ బిజెపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ ,టిడిపి ప్రభుత్వం పై మండిపడ్డారు. 2024లో ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి, జనసేన కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే మా లక్ష్యం గా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఏపీలో చంద్రబాబు ,జగన్ ప్రభుత్వాలు రెండు కుటుంబ పాలన పార్టీలే అని ఎద్దేవా చేశారు. ఏపీ అభివృద్ధి లేని అప్పుల రాష్ట్రమని ,అంతా అవినీతి మయమని అన్నారు. గూడూరు రైల్వే స్టేషన్ లో కేంద్ర ప్రభుత్వ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతూ ఉన్నాయని గుర్తు చేశారు . ఈ రాష్ట్రంలో బస్టాండ్లు అద్వానంగా ఉన్నాయని. 2006 నుంచి ఆంధ్ర రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఉన్నాయని...2014 తర్వాత మోడీ అధికారంలోకి వచ్చాక ఏపీలో విద్యుత్ కోతలు తగ్గాయని అన్నారు పట్టబద్రుల కు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కార కృషి చేసే వ్యక్తి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ని పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసనమండలికి పంపించాలని కోరారు .

# కంచి కామకోటి పీఠాధిపతికి ఘన స్వాగతం

విశాఖపట్నం రెండు రోజుల ఆధ్యాత్మిక కార్యక్రమాల నిమిత్తం అనకాపల్లి పట్టణానికి విచ్చేసిన కంచి కామకోటి పీఠాధిపతికి అనకాపల్లిలో ఘన స్వాగతం పలికారు.అక్కడనుండి భక్తజనం వెంట రాగా మంగళ వాయిద్యాలు తో కోలాటాలు, తప్పిడి గుళ్ళు, తోడపెద్దు సేవలతో పాదయాత్ర ద్వారా మెయిన్ రోడ్ లో గల శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయానికి చేరుకున్నారు.కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి అనకాపల్లి చేరుకున్నారు. రింగ్ రోడ్డు జంక్షన్ నుంచి శోభయాత్ర నిర్వహించారు. భారీగా భక్తులు తరలివచ్చారు. శ్రీ కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆలయానికి చేరుకుని రాత్రి అక్కడే బస చేస్తారు. ఈసందర్భంగా జయేంద్ర సరస్వతి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.సుంకరమెట్ట జంక్షన్ నుండి సూర్యనారాయణ స్వామి దేవాలయం నుండి శోభాయాత్ర ప్రారంభమవుతుందని ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణకుమార్ తెలియజేశారు. ముందుగా జయేంద్ర సరస్వతి మహాస్వామిని ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అక్కడనుండి మెయిన్ రోడ్ లో ఊరేగింపుగా శ్రీ కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవాలయం నందు విడిచి చేస్తారని ఆయన తెలియజేశారు. ఒకటి రెండు తారీకుల్లో మహా త్రిపుర సుందరి సమేత చంద్రమౌళీశ్వర స్వామి వారి అభిషేకాలు, త్రికాలార్చన, ఉంటాయన్నారు. ఈ ఊరేగింపులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి.....

## .కడప రెవెన్యూ డివిజన్ అధికారి పి ధర్మచంద్రారెడ్డి..



కడప మార్చి,1::: ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ , ఎపిఓ, సెక్టోరల్, రూట్ ఆఫీసర్లు శిక్షణ కార్యక్రమంలో అవగాహన పొంది పకడ్బందీగా, పారదర్శకంగా ఎమ్మెల్సీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని కడప రెవెన్యూ డివిజన్ అధికారి పి ధర్మచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సభా భవనంలో ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ , ఎపిఓ, సెక్టోరల్, రూట్ ఆఫీసర్లకు కడప రెవెన్యూ డివిజన్ అధికారి పి. ధర్మచంద్రారెడ్డి, బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి వెంకటరమణ, జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కడప రెవెన్యూ డివిజన్ అధికారి పి. ధర్మచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ , ఎపిఓ, సెక్టోరల్, రూట్ ఆఫీసర్లు అత్యంత పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని అలసత్వం వహించిన అధికారుల పైన చర్యలు తప్పవని ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు కు లోబడి పని చేయాలని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా, పారదర్శకంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా అందులో భాగస్వామ్యం అయ్యే సిబ్బందికి ముఖ్యంగా ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రొసైడింగ్ ఆఫీసర్స్ మరియు సెక్టోరియల్ ,రూట్ ఆఫీసర్స్ కి మొదటి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈనెల 13వ తారీఖున ఎమ్మెల్సీ టీచర్స్ మరియు పట్టభద్రుల ఎలక్షన్ పోలింగ్ ప్రక్రియను దృష్టిలో పెట్టుకొని



వైఎస్ఆర్ జిల్లా వ్యాప్తంగా 93 టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్స్ అదే విధంగా 38 పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్స్ మొత్తంగా 131 కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించబోతున్నామన్నారు. అందుకు ఆయా సిబ్బంది చేయవలసిన విధులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో మరియు వీడియో రూపంలో క్లుప్తంగా సమగ్రంగా వివరించి ఆయా సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా రెండవ శిక్షణ కార్యక్రమం ఈనెల 10వ తేదీన కూడా ప్రతి ఒక్కరు హాజరు కావలసిందిగా ఆ శిక్షణ కార్యక్రమం ద్వారా మరొకసారి పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా మరియు పారదర్శకంగా ఎమ్మెల్సీ టీచర్స్ మరియు పట్టబద్రులు ఎన్నికల ప్రక్రియను నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు చేసుకొని ఆయా సిబ్బంది అందరికీ శిక్షణలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు సెక్టోరియల్ మరియు రూట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వాహనాల ప్రారంభం

విశాఖపట్నం అర్మడ్ రిజర్వు ఆఫీస్ వద్ద విశాఖ నగర పోలీసు కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్, జి. వి. ఎం. సి. కమిషనర్ పి. రాజాబాబులు రెండు వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలు అందించడానికి ఈ వాహనాలు ఎంతగానో ఉపకరిస్తాయన్నా రు. బీచ్ పెట్రోలింగ్, క్యూఆర్టీ వెహికల్స్ గాను వీటిని ఉపయోగిస్తామని చెప్పారు. జీవీఎంసీ, విస్కో సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి లక్షల రూపాయలు విలువైన వాహనాలను పోలీసు శాఖకు అందించడంపై సీపీ హర్షం వ్యక్తం చేశారు.

# మైనార్టీల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉంది

కడప కడప నగరంలో ఆప్ కి ఆవాజ్ నగర మహాసభ మంగళవారం ఆప్ కి అవాజ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఆరిఫ్ ఖాన్ అధ్యక్షతన జరిగింది. మహాసభ అనంతరం కడప నగర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మక్బూల్ బాషా బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ వివరాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల ఐక్యత కోసం రాబోయే కాలంలో అన్ని వర్గాల ప్రజలను చైతన్యం పరుచుకుంటూ ఆప్ కి అవాజ్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ప్రజలను వివరిస్తూ ముందుకు పోతుందని నేడు మనకు పాలించే పాలకులు మైనార్టీలకు వాళ్ళ రాజకీయ స్వార్థం కోసం పదవులను కట్టబెడుతున్నారే తప్ప మా వర్గానికి అన్యాయం జరుగుతుందని ఎదిరించి మాట్లాడే నాయకుడే లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు ఈ నేపథ్యంలోనే మైనార్టీల ఐక్యత కోసం రాజ్యాంగపరంగా ఎన్నికల రూపంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై ప్రజలను చైతన్యం పరిచి ఉద్యమాల రూపంలో ముందుకు పోతామని నేడు ఎన్నుకోబడ్డ నూతన కమిటీ కూడా ఈ విధంగా పోరాటాలకు ప్రజలను పిలుపునిస్తుందని కోరుకుంటున్నానని ఆయన అన్నారు.

# జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి

## ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని దుస్థితి

బద్వేలు ఒక్క అవకాశం అంటూ ప్రజలను ఓట్లు అడిగారు అధికారులకు వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం గత నాలుగు సంవత్సరాల కాలంలో అధోగతి పాలయ్యింది రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు చివరికి ఉద్యోగులకు కూడా సకాలంలో జీతాలు ఇవ్వలేని దుస్థితి ప్రభుత్వానికి ఏర్పడింది గతంలో ఎప్పుడు కూడా ఇలాంటి పరిస్థితులు రాలేదు కేవలం జగన్మోహన్ రెడ్డి పాలలో మాత్రమే ఈ పరిస్థితి ఏర్పడింది వైకాపా ప్రభుత్వాన్ని ఎలా నమ్మాలో మీరే చెప్పాలని కడప పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి బద్వేలు తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి బద్వేలు మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి బద్వేలు మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి సూటిగా ప్రశ్నించారు బుధవారం పశ్చిమ రాయలసీమ పట్టపద్రుల తెలుగుదేశం ఎమ్మెల్సీ అభ్యర్థి భూమి రెడ్డి రామ గోపాల్ రెడ్డి మద్దతుగా బద్వేల్ లో ఉధృతంగా వారు ఎన్నికల ప్రచారం చేశారు బద్వేలు బాలుర ఉన్నత పాఠశాల పూసలవాడ పాఠశాల కోర్టు తదితర ప్రాంతాల్లో వారు ప్రచారం చేశారు ఓటర్లను కలిసి ఓట్లు అడిగారు తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓట్లు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని వారు కోరారు ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలన దారుణంగా తయారైందని ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెడుతూ వారిని అన్ని విధాలుగా వేధిస్తున్నారని గతంలో ఎప్పుడు కూడా ఇలాంటి సంఘటనలు అన్నారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రం రావణ కష్టంగా మారిందని వారు ఆరోపించారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ రాజకీయ పార్టీ నాయకులను వేధించడం గాని అక్రమ కేసులు పెట్టడం గాని జరగలేదన్నారు వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత అవినీతి పెరిగి పోయిందని ఆరోపించారుప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలో అవినీతి ఉందని వారు అన్నారు జగన్ పాలనకు త్వరలోనే చరమగీతం పాడేందుకు రాష్ట్రంలోని ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని వారన్నారు జగన్ పాలనకు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలే రిఫరాండమని వారు పేర్కొన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులను పట్టబద్రులు ఉపాధ్యాయులు ఓడించాలని వారు మరి మరి విజ్ఞప్తి చేశారు ఎమ్మెల్సీ ఎన్నికలు వైకాపాలనకు చరమగీతం పాడుతాయని వారు అన్నారు ఉద్యోగులు పట్ట బద్రులను వైకాపా ప్రభుత్వం అన్ని విధాల దగా చేసినట్లు వారు ఆరోపించారు ఇంకా పలు విషయాలు విలేకరుల సమావేశంలో వాళ్లు చెప్పడం జరిగింది ఎన్నికల ప్రచారంలో అట్లూరు బి కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి రామచంద్రారెడ్డి కెవి సుబ్బారెడ్డి దేశం పార్టీ మహిళ నాయకురాలు ఝాన్సీ పార్టీ నాయకులు బిగ్ బాస్ జహంగీర్ కొలవలి వేణుగోపాల్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# టిడిపి అధికారంలోకి రావడం ఖాయం !



## కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

ఎమ్మిగనూరు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని కేంద్ర మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిపేర్కొన్నారు. ఆయన బుధ వారం ఎమ్మిగనూరు పట్టణం ఓ వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి టిడిపి నాయకులతో మాట్లాడారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలకు, "యువ గళం" పేరుతో నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక, జీర్ణించుకోలేక ముఖ్యమంత్రి జగన్ అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. అరాచకమే వైసీపీ రాజ్యాంగంగా పాలన సాగిస్తోందన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు "గన్నవరం" ఘటన అద్దం పడుతోందని మండిపడ్డారు. తాము ఎందరో ముఖ్యమంత్రులను చూశామని ఇలాంటి రాక్షసత్వం కలిగిన ముఖ్యమంత్రిని చూడలేదన్నారు. జగన్ అమరావతి పై గుడ్డి ద్వేషంతో... రెండు లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తిని నిరార్థకం చేశారని దుయ్యబట్టారు. అమరావతి విధ్వంసంతో... మూడు ముక్కలాటతో.. రాష్ట్రంలో భూములు విలువ పడిపోయి 139 పరిశ్రమలు, ప్రఖ్యాత వ్యాపార, విద్యాసంస్థలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోవడంతో 60 వేల ఉద్యోగాలు కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ మద్య నిషేధం చేస్తానని హామీ ఇచ్చి, నమ్మించి మద్యం ఆదాయాన్ని 15 ఏళ్లు పాటు బ్యాంకులకు తాకట్టు పెట్టి, 25 వేల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి "పేదల సంపాదన" ను జలగల్లాగా తాగేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పక్కా గృహ నిర్మాణాల బకాయిలను వన్ టైం సెటిల్మెంట్ పేరుతో పేదల నుండి వసూళ్ళు చేసి 4500 కోట్లు దోపిడీ చేశారని తెలిపారు. బస్సు చార్జీలు రెండుసార్లు, విద్యుత్ చార్జీలు ఏడుసార్లు పెంచి ప్రజల నడ్డి విరచిన ఘనత జగన్ దేన న్నారు. జగన్ సర్కారు రాష్ట్రంలో నీళ్లు,నిధులు, నియామకాలకు మంగళం పాడి దోచుకోవడం,దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని, వైసీపీ నేతలకు "ధనయజ్ఞం" తప్ప "జలయజ్ఞం" తెలియదని ఎద్దేవ చేశారు. ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ కు అధికారం కట్ట పెట్టినందుకు ప్రజలు పశ్చాతాపం పడుతున్నారని, వై సీపీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారం చేపట్టిన వెంటనే జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులైన వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం, ఎల్. ఎల్.సి. అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులను పూర్తి చేసి కర్నూలు జిల్లాను సస్యశ్యామలంగా మార్చి రైతులకు అంకితం చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమం లో.. ఆదోని నియోజక వర్గం టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ, టిడిపి నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, గోనెగండ్ల మాజీ ఎంపీపీ కేవీ కృష్ణారెడ్డి, కదిరికోట ఆదె న్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, బూదురు రాఘవేంద్ర రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి గోనెగండ్ల ప్రభాకర్ నాయుడు, ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, గోనెగండ్ల మాజీ సర్పంచ్ బోయ రంగముని, బాబు నాయుడు, కె. తిమ్మాపురం కురుమన్న, పార్లపల్లి పాపరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కదిరిలో రిపోర్టర్ల పై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

## ఏపీయూడబ్ల్యూజే యూనియన్ డిమాండ్

కౌతాళం కదిరిలో పాత్రికేయులపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్ళితే శ్రీ సత్య సాయి జిల్లా కదిరి పట్టణంలో మూడు రోజుల క్రితం సీఐ ఇంటి వద్ద టీడీపీ శ్రేణులు చేసిన ఆందోళన కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు మీడియా మిత్రులు వెళ్ళారు. ఘటనను చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధుల సెల్ ఫోన్ల ను పోలీసులు లాక్కొని దౌర్జన్యం చేశారు. అలాగే ఘటనను చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై దాడులకు పాల్పడ్డారు. సీఐ మధు రిపోర్టర్లను నానా దుర్భాషలాడుతూ దాడి చేయాలని పోలీసులకు ఉసిగొల్పారు. ఔ ుఎ రిపోర్టర్ షబ్బీర్ సెల్ ఫోన్ లాక్కున్నారు. ఘటనలో రిపోర్టర్ల పై కదిరి సీఐ తమ్మిశెట్టి మధు రివర్స్ కేసులు పెట్టారు. స్థానిక రిపోర్టర్లు షబ్బీర్, సోమశేఖర్, జాన్, బాబ్జాన్ లపై పలు సెక్షన్లు కింద కేసు నమోదు చేశారు. ఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఇప్పటివరకు ఘటనకు కారణమైన కదిరి సీఐ మధు పై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా విధి నిర్వహణలో భాగంగా న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన రిపోర్టర్ల పై కేసులు పెట్టడాన్ని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) తీవ్రంగా ఖండిస్తోంది. కదిరి ఘటన రిపోర్టర్ల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాము. రిపోర్టర్ల పై దాడులకు పాల్పడిన పోలీసుల పైన, అందుకు కారణమైన సీఐ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. మా విన్నపాన్ని మన్నించి జర్నలిస్టులకు న్యాయం చేస్తారని, వారిపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతారని డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రంను అందించారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ మండల అధ్యక్షులు విజయ్ , ముక్తార్ బాషా వలి భాష, అంజి సాదిక్, కార్యదర్శి శివ ఈరన్న,బలరాం , తాలూకా సహాయ కార్యదర్శి ఆరిఫ్ , ముదుకప్ప,రామాంజనేయులు, అనిల్ కుమార్, హుసేని తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న ఎమ్మెల్సీ టీడీపీ ప్రచారం

## పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గెలిపించుకుందాం

కౌతాళం వైసీపీ ప్రభుత్వంలో సైకో పాలన నడుస్తుందని అరాచకాలకు, అవినీతి పాలనకు అడ్డగోలుగా నిలుస్తున్నారని మీ మీ ఓటుతో ప్రతి యువత సమాధానం చెప్పాలని తెలుగు దేశం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, మరియు క్లస్టర్ ఇంచార్జ్ వెంకటపతి రాజు పేర్కొన్నారు. గ్రామంలో 176 అభ్యర్థులను కాలనీలో ఎమ్మెల్సీ ప్రచారంలో పాల్గొన్నారు. టీడీపీ మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జ్ తిక్క రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశంపార్టీ నాయకులతో కలసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించరు. కార్యక్రమంలో మాట్లాడుతూ. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మొదటి ప్రాధాన్యతగా (1) ఓటు వేసి ఆశీర్వదించాలని సూచించారు. భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గెలిపించుకుంటే మనకి మొదటి

# జనసైనికుల భద్రత, శ్రేయస్సు...

## వారి కుటుంబాలకు భరోసాయే జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ఉద్దేశం

## బీసీ నాగరాజు

ఎమ్మిగనూరు బుధవారం జెఎస్పి తాలుకా నాయకులు బి సి నాగరాజు. బుధవారం ఎమ్మిగనూరు పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో జనసేన పార్టీ తాలుకా నాయకులు బి సి నాగరాజు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మార్చి నెల మూడో తారీకు లోపు జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులందరూ జనసేన పార్టీ "క్రియాశీలక సభ్యత్వాన్ని" నమోదు చేయించుకోవాలని సూచించారు, అలాగే రాష్ట్రంలో ఎంతోమంది జనసైనికులు అహర్నిశలు పార్టీ కోసం, ప్రజా సంక్షేమం కోసం, ప్రజాఉద్యమ సారధులుగా పనిచేస్తూ పాటుపడుతున్నారని అలాగే ఎన్నో వ్యయప్రయాసాలు ఓర్చీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న నేపథ్యంలో కొన్ని సందర్భాల్లో వారికి కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటూ ప్రమాదాలకు గురౌతూ మరణిస్తున్నారని, అలాగే పార్టీ కార్యకర్తలు అనారోగ్య పరిస్థితుల బారిన పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సందర్భంగా వీటిని దృష్టిలో ఉంచుకొని జనసేన పార్టీ అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ దేశంలో ఇదివరకు ఏ పార్టీ కూడా చేపట్టని విధంగా పార్టీ కార్యకర్త శ్రేయస్సు, భద్రత వారి కుటుంబాలకు భరోసా లాంటివి దృష్టిలో ఉంచుకొని ఈ "క్రియాశీలక సభ్యత్వ నమోదు" వంటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు, దేశంలో ఎన్నో పార్టీలు ఉన్నప్పటికీ కేవలం పార్టీ కార్యకర్తలను, వారి కుటుంబాలను ఒక ఓటు బ్యాంకుగా పరిగణించి వారి సేవలను వినియోగించుకుంటున్నాయని కానీ పార్టీ కార్యకర్తలకు గానీ వారి కుటుంబాలు గానీ ఏమైనా విపత్కర పరిస్థితిలు ఎదురైనా, పార్టీ కార్యకర్తలు మరణించినచో ఎటువంటి భరోసా, భద్రత ఇవ్వలేకపోతున్నాయని తెలిపారు, దేశంలో ఏ పార్టీ కూడా కార్యకర్త భద్రత, శ్రేయస్సు, వారి కుటుంబాలకు సంబంధించిన భద్రతా కోరుకోవడం లేదని, కేవలం పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు భద్రత, శ్రేయస్సు, వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తున్న ఏకైక పార్టీ జనసేన పార్టీ అని, దీనికి శ్రీకారం చుట్టిన ఏకైక వ్యక్తి జనసేన పార్టీ అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు,

# నేచురల్ స్టార్ తో కీర్తి సురేష్ లిప్ లాక్!

కీర్తి సురేష్ గేర్ మార్చిన సంగతి తెలిసిందే. 'సర్కారు వారి పాట'తో అమ్మడు కొన్ని కండీషన్లు చెరిపేసింది. ఆ సినిమాలో కాస్త డీ గ్లామర్ గా కనిపించి కుర్రాళ్లలో కాకలు పుట్టించింది. అయినా సరే అమ్మడు నటిగా బిజీ కాలేకపోతుంది. దీంతో దసరా కోసం నిబంధనల్ని మరింతగా సవరించినట్లు వినిపిస్తుంది. ఈ సినిమాలో అమ్మడు నాని తో ఏకంగా ఓ లిప్ లాక్ సన్నివేశంలోనే నటించిందిట. సరిగ్గా ఈసీన్ ఇంటర్వెల్ ముందు ఓ భారీ ఫైట్ సీన్ తర్వాత ఉ ంటుందిట.వాస్తవానికి ఈ సీన్ స్క్రిప్ట్ లో ముందు లేదుట. తర్వాత ఓ భారీ యాక్షన్ తర్వాత రొమాంటిక్ సీన్ పెడితే కనెక్టింగ్ బాగుంటుందని దర్శకుడు ఇలా ఆలోచించి సీన్ రాసినట్లు తెలుస్తోంది.అయితే లిప్ లాక్ ప్రపోజల్ కీర్తి ముందుకు వెళ్లగానే ఆమె కూడా ఎలాంటి కండీషన్లు పెట్టలేదుట. కాదు..కూడదు..చేయను వంటి అన్సర్స్ రాలేదుట. దీంతో అమ్మడు కండీషన్లు దాదాపు చెరిపేసినట్లుగానే కనిపిస్తుంది. ఇది నిజమైతే కీర్తి లో చోటు చేసుకున్న భారీ మార్పుగానే చెప్పాలి.మలయాళ నటి మేనక కుమార్తెగా ఎంట్రీ ఇచ్చిన అమ్మడు కెరీర్ ఆరంభంలో మడి కట్టుకున్న వైనం గురించి చెప్పాల్సిన పనిలేదు. స్కిన్ షోలు..పెదవి ముద్దులు..డీగ్లామర్ పాత్రలకు దూరంగా ఉండేది.ఎన్ని కోట్లు ఆపర్ చేసినా నో చెప్పేది. 'మహానటి' లాంటి సక్సెస్ తో వచ్చిన గుర్తింపు తో అమ్మడు కెరీర్ విషయంలో మరింత కఠినంగా వ్యవరించింది. సెలక్టివ్ గా సినిమాలు చేయడం..హీరోని బట్టి యస్ చెప్పడం వంటివి చేసేది.దీంతో అవకాశాలు గగనమైపోయాయి. ఆ తర్వాత మహేష్ సినిమాలో కాస్త స్కిన్ షో చేసింది. తాజా సన్నివేశం తో కండీషన్లు అన్నికరిగిపోయినట్లే కనిపిస్తుంది. ప్రస్తుతం హీరోయిన్ గా తెలుగులో దసరా ఛాన్స్ మాత్రమే ఉంది. ఈ సినిమా సక్సెస్ తో పాటు డీ గ్లామర్ గా హైలైట్ అయితే బౌన్స్ బ్యాక్ అయ్యే ఛాన్స్ ఉంది. ఇక మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న భోళా శంకర్ లో చెల్లెలి పాత్ర పోషిస్తుంది. తమిళ్ లో మాత్రం మూడు..నాలుగు సినిమాలు చేస్తోంది.






# శంకర్ కి మైత్రీ బ్యానర్ 50 కోట్లు అడ్వాన్స్!

దేశం గర్వించదగ్గ దర్శకుడు ఆర్సీ 15తో టాలీవుడ్ లో లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఎంతో కాలంగా తెలుగు సినిమాకు దర్శకత్వం వహించాలని ప్రేక్షకులు ఆశపడ్డారు. ఆ కోరిక ఇన్నాళ్లకు తీరుతుంది. సినిమా సక్సెస్ అయితే అభిమానుల్లో మరింత సంతోషం నిండుతుంది. ఇక కోలీవుడ్ లో ఆయన సక్సెస్ లు గురించి చెప్పదేం లేదు. ప్రస్తుతం రేసులో కాస్త వెనుకబడినా? ఆయన పనితనం మెచ్చని వారుండరు.పాన్ ఇండియా హీరోలంతా ఆయన కోసం క్యూ కడతారు. అలాంటి లెజెండరీ తో సినిమా టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురుచూస్తుందా? అంటే అవుననే వినిపిస్తుంది.శంకర్ రెడీ అంటే వందల కోట్లతో సినిమా నిర్మించడానికి రెడీగా ఉన్నట్లు నిర్మాణ వర్గాల నుంచి తాజాగా లీకైంది. అయితే మైత్రీ శంకర్ ని ఇప్పుడు కాదు..చరణ్ సినిమా లాక్ అయిన వెంటనే ఆయనకు టచ్ లోకి వెళ్లినట్లు ఆలస్యంగా వెలుగులోకి వస్తుంది.సదరు నిర్మాణ సంస్థ ఇప్పటికే 50 కోట్ల రూపాయాలు అడ్వాన్స్ కూడా చెల్లించిదిట. ఈ వ్యవహారాన్ని మధ్యలో ఉండి నడిపింది నిర్మాత దిల్ రాజు అని సమాచారం. శంకర్ కి కోలీవుడ్ బ్యానర్లలో కమిట్ మెంట్లు ఉన్నా దిల్ రాజు సహా చరణ్ మాట సాయం చేయడంతో మైత్రీ అడ్వాన్స్ ని తిరస్కరించలేక పోయినట్లు వినిపిస్తుంది. అయితే తమ సంస్థలో సినిమా చేయాలంటే మూడేళ్లు ఆగాలని శంకర్ కండీషన్ పెట్టారుట.అందుకు ఒకే అయితే ఆఫర్ చేసిన అడ్వాన్స్ తీసుకుం టానని చెప్పడం. .అందుకు మైత్రీ అంగీకరించడంతో ఈ డీల్ కుదిరినట్లు వినిపిస్తుంది. అంటే ఈ ప్రాజెక్ట్ 2026 లో పట్టాలెక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తానికి మైత్రీ మరోసారి తమ బ్రాండ్ ని చాటిందని చెప్పొచ్చు. మైత్రీ సంస్థ టాలీవుడ్ లో లాంచ్ అయిన నాటి నుంచి స్టార్ హీరోలే టార్గెట్ గా సినిమాలు చేసి సక్సెలతో దూసుకుపో తుంది.ఇప్పటివరకూ అపజయమెరుగని సంస్థగా పేరొందింది.

ఇప్పుడు ఏకంగా దేశం గర్వించదగ్గ దర్శకుడితోనే సినిమాకి రంగం సిద్దం చేస్తుంది. ఇప్పటికే 'పుష్ప' సినిమాతో మైత్రి సంస్థ పాన్ ఇండియాలో వెలిగిపోతున్న సంగతి తెలిసిందే.



# జాడేజా ఖాతాలో అరుదైన రికార్డు



టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఖాతాలో అరుదైన రికార్డు వచ్చి చేరింది. ఇండోర్ వేదికగా మొదలైన మూడో టెస్టులో ఆసీస్ ఇన్నింగ్స్‌లో ట్రెవిస్ హెడ్ వికెట్ తీయడం ద్వారా జడేజా అంతర్జాతీయ క్రికెట్‌లో 500 వికెట్లు పూర్తి చేసుకున్నాడు.బ్యాటుతో 5 వేల పరుగులు, బంతితో 500 వికెట్లు తీసిన రెండో భారత క్రికెటర్‌గా నిలిచాడు రవీంద్ర జడేజా.ఇంతకముందు టీమిండియా నుంచి కపిల్ దేవ్ ఒక్కడే ఈ ఫీట్ సాధించాడు. ఓవరాల్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ ఫీట్ సాధించిన 11వ ప్లేయర్ జడేజా. ఇంతకుముందు కపిల్ దేవ్‌తో పాటు ఇమ్రాన్ ఖాన్, ఇయాన్ బోథమ్, వసీం అక్రమ్, షాన్ పోలాక్, చమిందా వాస్, డానియల్ విటోరి, జాక్వస్ కలీస్, షాహిద్ అఫ్రిదీ, షకీబ్ అల్ హసన్ ఈ ఫీట్ సాధించారు.మ్యాచ్ విషయానికి వస్తే.. ఇండోర్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో టీమిండియా 109 పరుగులకే ఆలౌట్ అయింది. ఆసీస్ స్పిన్నర్లు కుహ్నెమన్, నాథన్ లియోన్, టాడ్ మర్ఫీ ధాటికి టీమిండియా బ్యాటర్లు నిలవలేకపోయారు. పిచ్‌పై బంతి అనూహ్యంగా టర్న్ అవుతుండడంతో ఎలా ఆడాలో తెలియక బ్యాటర్లు వికెట్లు పారేసుకున్నారు.కోహ్లి 22 పరుగులు చేయగా.. గిల్ 21 పరుగులు చేశాడు. కుహ్నెమన్ ఐదు వికెట్లు తీయగా.. లియోన్ 3, మర్ఫీ ఒక వికెట్ పడగొట్టాడు. అనంతరం బ్యాటింగ్ ఆరంభించిన ఆసీస్ వికెట్ నష్టానికి 56 పరుగులు చేసింది.

## బ్యాడ్మింటన్ ఆడుతూ గుండెపోటుతో కుప్పకూలి ప్లేయర్ మృతి

హైదరాబాద్: నగరంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బ్యాడ్మింటన్ ఆడుతూ గుండెపోటుతో కుప్పకూలాడో వ్యక్తి. లాలాపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ ఇండోర్ స్టేడియంలో ఈ ఘటన జరిగింది.మృతుడు మల్కాజిగిరికి చెందిన పరమేశ్ యాదవ్ అని పోలీసులు తెలిపారు.కాగా ప్రైవేట్ ఉద్యోగి పరమేష్ యాదవ్ (39) ప్రతిరోజు బ్యాడ్మింటన్ ఆడటానికి లాలాపేటలోని ప్రొ.జయశంకర్ ఇండోర్ స్టేడియానికి వస్తుంటాడు. ఎప్పటిలాగే మంగళవారం రాత్రి 7.30 గంటల సమయంలో బ్యాడ్మింటన్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలాడు. అపస్మారకస్థితికి చేరిన అతడినిఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190